## క్లుప్తంగా

### 240 మద్యం సీసాలు స్వాధీనం

సంతమాగులూరు(అద్దంకి) : అక్రమంగా మద్యం తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ ఎస్సై సైమన్ ఆదివారం తెలిపారు. ఎస్సై వివరాల మేరకు మండలంలోని వెంపరాల గ్రామానికి చెందిన సాయింపు రత్తయ్య, మేకల సుబ్బారావు సంతమాగులూరు మండలంలోని పుట్టావారిపాలెం ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి మద్యం సీసాలను తరలిస్తున్నారు. ఈ సమయంలో ఎస్ఈబీ పోలీసులు ఎన్నికల తనిఖీలో భాగంగా ఆటోను సోదా చేసి అందులోని 240 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### అదుపు తప్పిన వ్యాను

అద్దంకి రూరల్: వ్యాను అదుపు తప్పి నలుగురికి స్వల్పగాయాలు కాగా ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈఘటన మండలంలోని ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు. ముండ్లమూరు మండల సింగన్నపాలేనికి చెందిన నలుగురు ఆదివారం వ్యానులో అద్దంకి మండలంలోని శింగరకొండ వచ్చి వెళ్తున్నారు. మార్గమధ్యంలోని తిమ్మాయపాలెం రోడ్డులోని ఇటుకబట్టీల వద్దకు రాగానే వ్యాను డ్రైవర్ సడన్ బ్రేకు వేయటంతో వ్యాను అదుపు తప్పి పక్కకు పడింది. వ్యానులో ఉన్న నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. ఒకరి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్ర గాయలైన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు.

### ఎన్నికల నిబంధనలను అతిక్రమించిన టీడీపీ



పాఠశాల భవనంలో నిల్వ ఉంచిన వాటర్ క్యాన్‌లు

అద్దంకి రూరల్: అద్దంకి మండలంలోని గోపాలపురంలో ఆదివారం రాత్రి టీడీపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఆ పార్టీ నాయకులు భోజనాలను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా గ్రామంలోని పోలీంగ్ బూత్ అయిన ప్రభుత్వ పాఠశాలలో వంట సామాన్లు పెట్టి, పాఠశాల ఎదురుగా వంట చేసి భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయంపై స్థానికులు ఇది ఎన్నికల కోడ్‌ను ఉల్లఘించటమే కదా అని ప్రశ్నిస్తున్నారు. టీడీపీ నాయకుల విచ్చలవిడి పోకడకు ఇది ఒక నిదర్శనం అంటున్నారు.

# తెలుగుదేశం పార్టీలో మొదలైన భయం



కొరిశపాడు ఎస్టీకాలనీకి చెందిన వారితో అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన కొప్పరపాడు కాలనీ వాసులు

- ఎన్నికల్లో గెలవబోయేది వైఎస్సార్ సీపీనే
- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు
- పార్టీలోకి ఆహ్వానించిన అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి

బల్లికురవ/మేదరమెట్ల: మరికొన్ని రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో ఓడిపోతున్నామన్న భయం తెలుగుదేశం పార్టీ నాయకుల్లో కనబడుతోందని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కొప్పరపాడు టీడీపీ నాయకులు గ్రామ వైఎస్సార్ సీపీ నేతలు, మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలోని పది కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికి హనిమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారితో మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన మేనిపెస్టోకు మెచ్చి గ్రామాల వారీగా బడుగు, బలహీన వర్గాలు యువత, టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నారన్నారు.

పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని మే 13న జరిగే ఎన్నికల్లో తనకు, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు బటన్ నొక్కి ఆశీర్వదించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో బొంతురామయ్య, కె.సుబ్బారావు, రాచగిరి పెద్దమ్మాయి, అంకారావు, అర్జున్, శ్రీనివాసరావు, పందిరి అశోక్, అంజయ్య, మెలికా అంకారావు తదితరులు ఉన్నారు.

➤ కొప్పరపాడు సచివాలయంలో పని చేస్తున్న 5, 10 క్లస్టర్ వలంటీర్లు, షేక్ అబ్దులా, బొంతు నాని రాజీనామాలతో హనిమిరెడ్డిని కలిసి సంఘీభావంతో విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు. కార్యక్రమాల్లో స్థానిక నేతలు బండారు గురవయ్య, ఆదెయ్య, మూఢవత్ దానానాయక్, పందిరి శ్రీనివాసరావు, బుర్రి ఆదినారాయణ, గోపాటి తిరుపాలు, తదితరులు ఉన్నారు.

➤ కొరిశపాడు ఎస్టీ కాలనీకి చెందిన నాయకులు హనిమిరెడ్డిని ఆదివారం కలిశారు. ఈసందర్భంగా హనిమిరెడ్డికి తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# బాలాజీ గెలుపు.. అభివృద్ధికి మలుపు



వలపర్ల ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న యడం లక్ష్మి



కారంచేడులో ముస్లిం బజారులో ఎన్నికల ప్రచారంలో బాలాజీ కుటుంబ సభ్యులు

- ఎన్నికల ప్రచారంలో బాలాజీ కుటుంబ సభ్యులు

కారంచేడు/చినగంజాం/మార్టూరు/యద్దనపూడి: నియోజకవర్గంలో అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ గెలపు అభివృద్ధికి మలుపవుతుందని యడం బాలాజీ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. బాలాజీ సతీమణి యడం హరిత ఆదివారం కారంచేడు గ్రామంలో స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని పాత మాలపల్లి, ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీ, ముస్లీం బజారులలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆమె వివరించారు. కార్యక్రమంలో యడం బాలాజీ కుమార్తెలు శ్రీనిత్య, శ్రీనిధి, జేసీఎస్ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, జాగర్లమూడి చౌదరి, యార్లగడ్డ పాపారావు, చాగంటి వాసు, బీ హరిప్రసాద్, జాగర్లమూడి సందీప్, టీ సుబ్బారాయుడు, గర్నెపూడి ప్రసాద్, సుధారాణి, కుంభా సుజాత, పాదర్తి వెంకటరత్నం, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

☛ యద్దనపూడిలో ఎంపీపీ పులగం రజనీ, ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, పూనూరులో సర్పంచ్ మేకా సుధాకర్, మాజీ సొసైటీ అధ్యక్షుడు పిడపర్తి రామకోటిరెడ్డి, బొబ్బేపల్లి శ్రీకాంత్, గన్నవరంలో దూళ్లిపాళ్ల వేణు, చెరుకూరి వేణు, వింజనంపాడులో సర్పంచ్ తూబాటి సుమలత, చిలుకూరి కృష్ణయ్య, చిమటవారిపాలెం గనిపిశెట్టి వెంకట్రావు, మువ్వల రాంబాబు, జాగర్లమూడిలో బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి,నక్కా పోతిరెడ్డి, మానుగొండ శ్రీనివాసరెడ్డి, సూరవరపపల్లిలో సర్పంచ్ సన్నెబోయిన వెంకటప్పయ్య, చింతపల్లిపాడులో జంపాని కోటేశ్వరావు, యనమదల రాయి పృథ్వీరాజు, పోలూరు దొడ్డా రవికుమార్, గనిపిశెట్టి రామకృష్ణ, ఎంపీటీసీ షేక్ ఖాసింవలి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.

☛ మార్టూరు మండలం వలపర్లలో యడం బాలాజీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని యడం బాలాజీ సోదరి యడం లక్ష్మి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వలపర్ల గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

☛ చినగంజాం పంచాయతీ పరిధిలోని మహాలక్ష్మీ కాలనీలో నాయకులు ఇంటింటికి తిరిగి ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, పర్చూరు శాసనసభకు యడం బాలాజీని, బాపట్ల పార్లమెంట్‌కు నందిగం సురేష్‌ను గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆమంచి వెంకట సుబ్బారావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాదర్తి ప్రకాష్, పర్వతరెడ్డి వెంకయ్య, ఎస్ సుబ్బారెడ్డి, గంటా నాగరాజు, తుమ్మలపెంట బాపయ్య, చెన్నయ్య, పుల్లయ్య, ఎస్ రామకృష్ణ పాల్గొన్నారు.



యద్దనపూడిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎస్సీసెల్ అధ్యక్షుడు రాంబాబు



పూనూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు



చినగంజాం మహాలక్ష్మి కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు

# పేదల పక్షపాతి సీఎం జగన్



సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్

- ఎమ్మెల్యే కరణం, అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్



సమావేశానికి హాజరైన జనం

వేటపాలెం: సంక్షేమ పథకాలు పేదలందరికి అందేలా చర్యలు చేపడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి స్థానిక ఎస్సీ కాలనీ, చేగుడివారివీధి, శాలివాహన వీదిలో పెద్దలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఐదేళ్లు మంచి పాలన అందించిన జగన్‌మోహన్‌రెడ్డిని పేద, బడుగు, బలహీన వర్గాలు మద్దతు నిచ్చి గెలిపించాలన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి పథకాన్ని సీఎం పక్కాగా అమలు చేశారగి గుర్తుచేశారు. 2024 జగనన్న మేనిఫెస్టో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వెంకటేష్‌కి, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్ కి రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మహిళా పార్టీ అధ్యక్షురాలు సీతా మహలక్ష్మీ, జార్జీ శ్యామేలు, అందెకృష్ణ, జిడుగు మస్తాన్ పాల్గొన్నారు.

**చీరాలలో ఫ్యాన్ తిరగాలి..**

మండలం అక్కయ్యపాలెం పంచాయతీలో లక్ష్మీపురం, మాచర్ల మోహనరావు కాలనీ, గురవయ్య కాలనీ, సీతారామరాజు కాలనీ, సింధూర్ కాలనీలో గ్రామ ప్రజల ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తిమోతి, బుర్ల శివ,పల్లం సురేష్, విజయ్, పోలా వెంకటేశ్వర్లు, చక్రపాణి, జగదీష్, నాగరాజు,వెంకట సుబ్బారావు, వీర్రాజు, గణపతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి



# ఫ్యాన్ గెలుపు ప్రభంజనం సృష్టించాలి



అద్దంకి 19వ వార్డులో ప్రచారం చేస్తున్న నరసింహారెడ్డి



కోటపాడులో మహిళకు మేనిఫెస్టో కరపత్రం ఇస్తున్న రాజ్యలక్ష్మి



అద్దంకిలో ప్రచారం నిర్వహిస్తున్న హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి

- ప్రచారంలో హనిమిరెడ్డి కుటుంబ సభ్యులు

జే.పంగులూరు: అద్దంకి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పానెం చిన హనిమిరెడ్డిని, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించాలని ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా ఇన్‌చార్జ్ రాష్ట్ర కో కన్వీనర్ అల్లూరి చిరంజీవి మాదిగ అన్నారు. మండల పరిధిలోని నార్నేవారిపాలెంలో ఆదివారం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి ఎన్నికల కరపత్రం అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలన్ని జగనన్న వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ కన్వీనర్ సందిపోగు బుజ్జి, తాటిపర్తి రాజు, జర్రా సాంసన్, నిసీస్, రాజు, వెంకట్రావు, ఇస్సాకు, ఆంజనేయులు, మోషే తదితరులు ఉన్నారు.



నార్నెవారిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

జే పంగులూరు: మండలంలోని కోటపాడులో పానెం చిన హనిమిరెడ్డి సోదరి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మా తమ్ముడు హనిమిరెడ్డికి ఒక్కసారి అవకాశమివ్వాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.

అద్దంకి రూరల్: అద్దంకి పట్టణం కలవకూరు రోడ్డులోని వైఎస్సార్ అపార్ట్‌మెంట్, పరిసర ప్రాంతాల్లో హనిమిరెడ్డి సతీమణి పానెం ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంతమాగులూరు మండలం గురిజేపల్లిలో మండల ఇంఛార్జి కైపు మహేష్‌రెడ్డి సతీమణి కైపు సుష్మ, అద్దంకి పట్టణం 19వ వార్డులో వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి హనిమిరెడ్డి గెలుపుకోసం ఇంటింట ప్రచారం నిర్వహించారు.



గురిజేపల్లిలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న కైపు సుష్మ

## ఎస్సీల ఓట్లన్నీ వైఎస్సార్ సీపీకే



మాట్లాడుతున్న జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాబురావు

చినగంజాం: సాధారణ ఎన్నికల్లో భాగంగా మే 13న జరిగే పోలింగ్‌లో ఎస్సీల ఓట్లు అన్ని వైఎస్సార్ సీపీకి వేసి జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి గెలిపించుకుందామని జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు, చినగంజాం మండల వైస్ ఎంపీపీ కాటుకూరి బాబురావు పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామ ఎస్సీ కాలనీల్లో ఆదివారం ఆయన విస్తృత పర్యటన నిర్వహించి ఎస్సీ సామాజిక వర్గ ప్రజలతో ఆయన సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశానికి ఓటు వేస్తే బీజేపీతో కూడిన కూటమికి ఓటు వేసినట్లేనని అన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులు యడం బాలాజీని, నందిగం సురేష్‌ను గెలిపించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పర్చూరు ,చినగంజాం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాదర్తి ప్రకాష్, కట్టా రత్నరాజు, కూరాకుల ఇస్సాక్, స్థానిక ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పాలనలో సంతోషాలు..



కరపత్రాలు అందించి ఓటు అభ్యర్థిస్తున్న కరణం గీత, శాంతిప్రియ



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న గోరంట్ల సుధారాణి

- ప్రచారంలో కరణం కుటుంబ సభ్యులు

చీరాల టౌన్: కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ అభ్యర్థి భార్య కరణం గీత, ఎమ్మెల్యే కరణం బలరాం కుమార్తె గోరంట్ల సుధారాణి, వడపట్ల శాంతిప్రియ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని జాండ్రపేట గ్రామ పంచాయతీలో మార్కెట్, తదితర వ్యాపార కూడళ్లలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరిందన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో మరొక్కటి లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి సాగించిన పాలనపై రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. తన పాలనలో మంచి జరిగి ఉంటేనే తనను ఆశీర్వదించడంటూ ప్రజల ముందుకు వచ్చిన ఏకైక నాయకుడు జగన్ మాత్రమేనన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా కరణం వెంకటేష్‌ను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, 10వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్-2 మహిళా ఇన్‌చార్జి గోలి స్వాతి, కో-ఆప్షన్ మెంబర్ షేక్ ఫాతిమా, మండల అధ్యక్షుడు అంకాళరెడ్డి, మాజీ జడ్పీటీసీ అరుణ, అద్దంకిరెడ్డి, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వం ఆత్మీయ సమ్మేళనం

- 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



గురువులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

చీరాల టౌన్: నూనూగు మీసాలు, తోటివారిని ఆటపట్టించే వయస్సు, ఉపాధ్యాయులతో మందలింపులు ఓవైపు. చదువుకుని ఉన్నత స్థానాల్లో నిలిచిన అప్పటి విద్యార్థులు 22 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. ఒకరికొకరూ ఆప్యాయంగా పలుకరించుకుంటూ అప్పుడు జరిగిన ఘటనలను తలుచుకుంటూ ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఈఆనందోత్సవాలకు ఆదివారం మండలంలోని ఈపురుపాలెం బాలుర ఉన్నతపాఠశాల వేదికైంది. 2001-02 సంవత్సరం ఈపురుపాలెం బాయ్స్ హైస్కూల్లో పదోతరగతి చదివిన విద్యార్థులందరూ తాము పాఠశాలలో చదివి 22 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరూ హాజరై ఒకరినొకరు పలకరించుకుంటూ అప్పటి సంగతులను గుర్తుకుతెచ్చుకున్నారు. కుటుంబ సభ్యులతో సహ అందరం ఒక చోట కలుసుకోవాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పూర్వ విద్యార్థల సంఘం ప్రతినిధులు తులసీ, దావూద్‌వలి, శ్రీను, షరీఫ్, ప్రసన్న, అన్నమ్మ, నరేష్, జయప్రకాష్‌లు తెలిపారు. 145 మంది పూర్వవిద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు తులసీకుమారి, విశాలాక్షి, రత్నావళి, వీరాంజనేయులు, శివాజీ, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, ఉదయ్‌భాస్కరరావు, జయరాజులను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు పొందారు.